క్లుప్తంగా

చెరువు భూమి కబ్జాను అరికట్టండి



డిచ్‌పల్లి: మండలంలోని ఘన్‌పూర్ గ్రామ రాజరాజేశ్వర చెరువు భూమిని గుర్తు తెలియని వ్యక్తులు కబ్జా చేస్తున్నారని, వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు బుధవారం వీడీసీ ఆధ్వర్యంలో తహసీల్ కార్యాలయానికి తరలివచ్చారు. తహసీల్దార్ ప్రభాకర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ.. కొందరు వ్యక్తులు సుమారు 3ఎకరాల భూమికి హద్దులు పాతి తమదని చెబుతున్నారని తెలిపారు. చెరువు భూమి కబ్జాకు గురికాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే చెరువు శిఖం భూమి చుట్టూ కందకం తవ్వుకుంటామని అందుకు అధికారులు సహకరించాలని గ్రామస్తులు విన్నవించారు.

విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

నిజామాబాద్‌అర్బన్: జిల్లాలోని కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలో అడ్మిషన్ల కోసం వెళ్లిన విద్యార్థి తల్లిదండ్రులకు, విద్యార్థికి ప్రవేశ పరీక్ష, లాటరీ పద్ధతి ద్వారా అడ్మిషన్ చేపడుతున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఏ జిల్లా కార్యదర్శి జ్వాల కోరారు. నగరంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రయివేటు, కార్పొరేట్ బడుల్లో నైపుణ్యం ఉన్నటువంటి విద్యార్థికి మాత్రమే అడ్మిషన్లు ఇస్తున్నారన్నారు. ప్రతిభ చూపని, నైపుణ్యం లేని విద్యార్థులకు అడ్మిషన్లు లేవంటూ, ఒకవేళ అడ్మిషన్ తప్పనిసరిగా కావాలంటే కింది తరగతికి ప్రవేశాలు ఇస్తామంటున్నారన్నారు. వెంటనే అధికారులు స్పందించి నిబంధనలు పాటించని ఆయా విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా అధ్యక్షురాలు మేఘన, ఉపాధ్యక్షురాలు సంజన, నగర అధ్యక్ష, కార్యదర్శులు హర్షిత, రుచిత పాల్గొన్నారు

భీంగల్ విద్యార్థినికి నీట్‌లో అర్హత



హీనసాహెర్

నిజామాబాద్‌అర్బన్: భీమ్‌గల్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ బైపీసీ చదివిన విద్యార్థి హీనసాహెర్ నీట్ ఎంట్రెన్స్‌లో 676 ర్యాంక్ సాధించింది. హీనసాహెర్ ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలో 1000 మార్కులకు గాను 985 మార్కులను సాధించడంతోపాటు మెడికల్ విద్యకు అర్హతను సాధించి తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచింది. విద్యార్థినికి ప్రభుత్వ వైద్య కళాశాల నందు సీట్ లభించడం చాలా ఆనందంగా ఉందని ప్రిన్సిపాల్ అబ్బ చిరంజీవి బుధవారం హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కళాశాలలు కూడా ప్రయివేటు కళాశాలకు దీటుగా విద్యను అందించడంలో ఏమాత్రం తీసిపోకుండా ఉన్నాయని, రాబోయే రోజుల్లో మరిన్ని సీట్లను సాధిస్తామని ఆయన తెలిపారు.

విద్యార్థి దశలోనే లక్ష్యాలు నిర్దేశించుకోవాలి



సుభాష్‌నగర్: విద్యార్థి దశలోనే లక్ష్యాలు నిర్దేశించుకోవాలని, భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించుకోవాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. నగరంలోని శ్రద్ధానంద్‌గంజ్‌లోగల ఉమా మహేశ్వర కల్యాణమండపంలో బుధవారం వాసవి జనతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత స్కూల్ బ్యాగులు, పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై, పుస్తకాలతో పాటు స్కూల్ బ్యాగులను విరాళంగా అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యతోనే భవిష్యత్ ఉంటుందని, చదువుకు పేదరికం అడ్డుకాదని తెలిపారు. ఆర్యవైశ్య నాందేవ్ వాడ సంఘం అధ్యక్షుడు లాభిశెట్టి శ్రీనివాస్ గుప్తా, రిటైర్డ్ గెజిటెడ్ ఉపాధ్యాయుడు సింధూర మాణిక్యం గుప్తా, గూడెపు సాయిప్రసాద్, మాటూరి లక్ష్మణ్, బచ్చు సాయి కృష్ణ, నంగునూరి నితిన్ కుమార్, కావర్తి భరత్, ఆర్యవైశ్యులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ బడుల తనిఖీ

మాక్లూర్: మండలంలోని గంగరమంద, వేణు కిషాన్‌నగర్‌తండా అమ్మ ఆదర్శ పాఠశాలలో కొనసాగుతున్న పనులను బుధవారం ఎంపీడీవో క్రాంతి తనిఖీ చేశారు. జూన్ 12న అన్ని ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమవుతున్నందున పనులను వేగంగా జరిపించాలని ఏఈ శ్రీనివాస్‌ను ఆదేశించారు. పనుల్లో జాప్యం చేస్తే సహించేది ఉండదన్నారు. ఇప్పటికే ఆలస్యం అయిందని ఇంకా ఏ మాత్రం ఆలస్యం చేయకుండా పనులను పూర్తి చేయించాలన్నారు.

ఘనంగా పర్యావరణ దినోత్సవం



మెంట్రాజ్‌పల్లిలో మొక్క నాటుతున్న అధికారులు



డిచ్‌పల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న ఆర్‌ఎస్‌ఈటీఐ డైరెక్టర్ శ్రీనివాస్, ట్రైయినీలు, సిబ్బంది

డిచ్‌పల్లి/నిజామాబాద్‌అర్బన్/మోపాల్/నిజామాబాద్‌రూరల్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాకేంద్రంతోపాటు అన్ని మండలాలు, గ్రామాల్లో స్థానిక అధికారులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. డిచ్‌పల్లి మండలం మెంట్రాజ్‌పల్లి గ్రామంలో ఎంపీడీవో రవీందర్, ఉపాధి హామీ సిబ్బంది, ఉపాధి కూలీలు, గ్రామస్తులతో కలిసి మొక్కలు నాటారు. అంతకుముందు ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించి, పర్యావరణాన్ని రక్షించాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతిజ్ఞ చేయించారు. డిచ్‌పల్లిలోని ఎస్‌బీఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (ఆర్ఎస్ఈటీఐ) ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్ఎస్ఈటీఐ ఆవరణలో సంస్థ డైరెక్టర్ సుంకం శ్రీనివాస్‌తో కలిసి ఎస్‌బీఐ ఏవో చీఫ్ మేనేజర్ రవికుమార్ మొక్కలు నాటారు. శిక్షణ అభ్యర్థులతో పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. నగరంలోని మాణిక్ భవన్ పాఠశాలలో వాసవి క్లబ్ గవర్నర్ గాదె సుదర్శన్‌గుప్తా మొక్కలు నాటారు. మోపాల్ మండలంలోని బాడ్సి, కులాస్‌పూర్ గ్రామాల్లో ఈజీఎస్ ఆధ్వర్యంలో అమృత్ సరోవర్‌లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పర్యావరణాన్ని కాపాడాలని ఎంపీడీఓ లింగం ప్రతి ఒక్కరితో ప్రతిజ్ఞ చేయించారు. నిజామాబాద్‌రూరల్ మండలంలోని మల్కాపూర్(ఎం) గ్రామ పంచాయతీలో పర్యావరణ దినోత్సవం సందర్భంగా అమృత్‌సరోవర్ స్థలంలో ఎంపీడీవో మధురిమ, ఏపీవో పద్మ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు.



నగరంలోని మాణిక్‌భవన్ పాఠశాలలో..



మల్కాపూర్ గ్రామంలో..



బాడ్సి గ్రామంలో..

ప్రమాదకరంగా వంతెన



వంతెన వద్ద కోతకు గురైన రోడ్డు

సిరికొండ: మండలంలోని తూంపల్లి నుంచి పాకాలకు వెళ్లే మార్గంలో దట్టమైన అటవీ ప్రాంతంలో వంతెన వద్ద రోడ్డు కోతకు గురవడంతో ప్రయాణం ప్రమాదకరంగా మారింది. గత ఏడాది జూలైలో కురిసిన భారీ వర్షాలకు వాగు పొంగి వంతెనపై నుంచి వరదనీరు ఉధృతంగా ప్రవహించింది. దీంతో వంతెన సైడ్ వాల్ ధ్వంసమై వాగులో పడిపోయి, రోడ్డు కోతకు గురైంది. ఈ మార్గంలో పాకాల గ్రామంతో పాటు పుణ్యక్షేత్రమైన ఎదురు కొండ వెంకటేశ్వర స్వామి ఆలయం ఉంది. ఆలయానికి మండలం నుంచే కాకుండా ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు దర్శనానికి వస్తుంటారు. ఆర్టీసీ బస్సు కూడా రాకపోకలు సాగిస్తుంటుంది. పాకాల మీదుగా పందిమడుగు, చీమన్‌పల్లి గ్రామస్తులు రాకపోకలు సాగిస్తుంటారు. కానీ ప్రమాదకరంగా మారిన వంతెన వద్ద ప్రయాణికులు బిక్కుబిక్కుమంటు రాకపోకలు సాగిస్తున్నారు. రోడ్డు కోతకు గురై ఏడాది కావస్తున్నా అధికారులు మరమ్మతులు చేపట్టడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. వర్షాలు కురవకముందే మరమ్మతులు చేపడితే సరే, లేదంటే వర్షాకాలంలో వరదలకు మొరం కొట్టుకుపోయి రోడ్డు పూర్తిగా తెగిపోయే అవకాశం ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి కోతకు గురైన రోడ్డుకు త్వరగా మరమ్మతులు చేయించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

అందుబాటులో జనుము విత్తనాలు



రుద్రూర్: కోటగిరి ఉమ్మడి మండలానికి జనుము విత్తనాలు వచ్చినట్లు మండల వ్యవసాయ శాఖాధికారి శ్రీనివాస్ రావ్ బుధవారం తెలిపారు. రైతులకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ విత్తనాలు సబ్సిడీ పోను 40 కిలోల బ్యాగు రూ.1448లకు లభిస్తుందన్నా రు. కావాల్సిన రైతులు ఆన్‌లైన్ పర్మిట్ ద్వారా కోటగిరి సింగిల్ విండో నుంచి పొందగలరని కోరారు. జనుము విత్తనాల కోసం పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ జిరాక్స్ ప్రతులతో సంప్రదించాలని తెలిపారు.

విద్యుత్ సమస్యలుంటే సంప్రదించండి

- టీజీఎస్‌పీడీసీఎల్ డిచ్‌పల్లి డివిజన్ డీఈ ఉత్తమ్ కుమార్
- సెక్షన్ ఏఈల ఫోన్ నెంబర్ల ప్రకటన

డిచ్‌పల్లి: టీజీ ఎస్‌పీడీసీఎల్ డిచ్‌పల్లి డివిజన్ పరిధిలో విద్యుత్ సమస్యలు ఉంటే అధికారులు సంప్రదించాలని డీఈ ఉత్తమ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సమస్యలను పరిష్కరించడానికి, నాణ్యమైన విద్యుత్ సరఫరా, మెరుగైన సేవలు పొందడానికి వినియోగదారులు మండల విద్యుత్ ఏఈల ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు. ఇందుకోసం వారి ఫోన్ నెంబర్లను ప్రజల ముందుకు తీసుకొస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ ఫోన్ నెంబర్లను అందుబాటులో ఉంచుకోవాలని, విద్యుత్ అంతరాయాలు కలిగినా, సమస్యలున్నా దిగువ తెలిపిన నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు.

డిచ్‌పల్లి డివిజన్ పరిధిలోని అధికారులు, వారి ఫోన్ నెంబర్లు

1. డిచ్‌పల్లి మండలం:
   - ఏఈ డిచ్‌పల్లి - 94408 11618
   - ఏఈ బర్ధిపూర్ - 94408 11620
2. జక్రాన్‌పల్లి మండలం:
   - ఏఈ జక్రాన్‌పల్లి - 94408 11634
   - ఏఈ పడ్కల్ - 83309 62050
3. నిజామాబాద్ రూరల్ మండలం:
   - ఏఈ రూరల్ - 94408 11284
   - ఏఈ సారంగాపూర్ - 94408 11617
4. మోపాల్ మండలం:
   - ఏఈ మోపాల్ - 79016 78180
5. ఇందల్వాయి మండలం:
   - ఏఈ ఇందల్వాయి - 79016 78185
   - ఏఈ ఎల్లారెడ్డిపల్లి - 83310 17712
6. ధర్పల్లి మండలం:
   - ఏఈ ధర్పల్లి - 94408 11619
7. సిరికొండ మండలం:
   - ఏఈ సిరికొండ - 94408 11637
   - ఏఈ గడ్కోల్ - 83310 17725

పీఎంపీ క్లినిక్‌ల తనిఖీ



రుద్రూర్: కోటగిరి మండలంలోని కొత్తపల్లి, ఎత్తొండ గ్రామాల్లో పీఎంపీ క్లినిక్‌లను బుధవారం ఉమ్మడి మండల ఆరోగ్య విస్తరణ అధి కారి గోవర్ధన్ తనిఖీ చేశారు. స్థానికులకు చికి త్స అందిస్తున్న సిబ్బంది వివరాలు సేకరించా రు. చికిత్స నిర్వహిస్తున్న పీఎంపీ సర్టిఫికెట్, ఆధార్‌కార్డు, ఫొటోను వారి వద్ద నుంచి తీసుకున్నారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పీఎంపీల వివరాలు సేకరిస్తున్నామని ఆయన తెలిపారు. స్థానిక ఆరోగ్య సిబ్బంది ప్రమీల, సరోజ, లలిత, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్, బీజేపీ ఒక్కటై కాంగ్రెస్‌ను ఓడించాయి

వేల్పూర్: పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్‌ఎస్, బీజేపీలు ఒక్కటై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్‌రెడ్డిని ఓడించారని వేల్పూర్ మండల కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం నర్సారెడ్డి, నాయకులు రాజేందర్, రాజేశ్వర్, నరేందర్, నర్సయ్య, రమణ, చరణ్ బుధవారం వేల్పూర్‌లో విలేకరులతో మాట్లాడారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో జీవన్‌రెడ్డికి ప్రజల ఆదరణను చూసి ఓర్వలేక బీఆర్‌ఎస్, బీజేపీ ఒక్కటై బీజేపీ అభ్యర్థికి గంపగుత్తగా ఓట్లు వేయించారని ఆరోపించారు. ఎంపీ ఎన్నికల్లో నైతిక విజయం కాంగ్రెస్‌దేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి కోసం శ్రమించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.

ఎంపీ అర్వింద్‌కు శుభాకాంక్షల వెల్లువ



ఎంపీ అర్వింద్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న సిరికొండ మండల నాయకులు



ధర్పల్లి బీజేపీ నాయకులతో ఎంపీ అర్వింద్

ధర్పల్లి: పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో నిజామాబాద్ ఎంపీగా బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ విజయం సాధించారు. ఈసందర్భంగా ధర్పల్లి బీజేపీ నాయకులు బుధవారం ఎంపీ అర్వింద్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనను శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేశారు. నాయకులు కర్క గంగారెడ్డి, దాసు, శ్రీనివాస్, నరేష్ ఉన్నారు.

సిరికొండ: నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌ను మండల బీజేపీ నాయకులు బుధవారం కలిశారు. నిజామాబాద్ ఎంపీగా రెండోసారి ఘన విజయం సాధించినందుకు వారు ఎంపీకి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బీసీ మోర్చా జిల్లా కార్యదర్శి రామస్వామి, ఐటీ సెల్ మండల కన్వీనర్ గోవింద్ ఉన్నారు.

బీజేపీ లీగల్ సెల్ సంబురాలు



స్వీట్లు తినిపించుకుంటున్న న్యాయవాదులు

ఖలీల్‌వాడి: నగరంలోని జిల్లా కోర్టు ఎదుట బుధవారం బీజేపీ లీగల్ సెల్ న్యాయవాదులు సంబురాలు నిర్వహించారు. లోక్‌సభ ఎన్నికల్లో నిజామాబాద్ ఎంపీగా బీజేపీ అభ్యర్థి అర్వింద్ ధర్మపురి విజయం సాధించడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. టపాసులు పేల్చి, స్వీట్లు పంచుకున్నారు. న్యాయవాదులు జగన్ మోహన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు



బాల్కొండ: ఖరీఫ్ సీజన్‌లో రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటా మని బాల్కొండ వ్యవసాయ అధికారి మహేందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో విత్తన దుకాణాలను బుధవారం ఆయన ఏఎస్సై శంకర్‌తో కలిసి తనిఖీ చేశారు. రైతులకు విత్తనాలు అమ్మినప్పుడు బిల్ రసీదు అందించాలన్నారు. రైతులు ఆ బిల్లును, బస్తాలను పంట చేతికి అందే వరకు జాగ్రత్తగా భద్రపరుచుకోవాలన్నారు. డీలర్లు సంబంధిత స్టాకు రిజిష్టర్లు, బిల్‌బుక్‌లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలన్నారు. ఏఈవోలు ఉన్నారు.

నేటి చిత్రం..

డ్రెయినేజీని శుభ్రం చేయరూ..



మండలంలోని న్యావనంది గ్రామంలోగల డ్రెయినేజీల్లో చెత్తా చెదారం పేరుకుపోయింది. దీంతో పరిసరాల్లో దుర్గంధం వెదజల్లడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మురికి కాలువలను పారిశుధ్య కార్మికులు ఎప్పటికప్పుడు శుభ్రం చేయక పోవడంతో చెత్త పేరుకుపోతుందని అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రెయినేజీని శుభ్రం చేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

-సిరికొండ

రూరల్‌లో బీజేపీకే జైకొట్టిన ఓటర్లు



డిచ్‌పల్లి మండలంలో పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు (ఫైల్)

- 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పట్టం
- పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఆధిక్యం

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): లోక్‌సభ ఎన్నికల్లో నిజామాబాద్ ఎంపీ బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ వరుసగా రెండోసారి విజయం సాధించడంలో నిజామాబాద్ రూరల్ ఓటర్ల పాత్ర కీలకంగా మారింది. నియోజకవర్గం పరిధిలోని డిచ్‌పల్లి, ఇందల్వాయి, ధర్పల్లి, సిరికొండ, జక్రాన్‌పల్లి, నిజామాబాద్ రూరల్, మోపాల్ మండలాల్లో 293 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. మొత్తం ఓటర్ల సంఖ్య 2,56,593 ఉండగా ఇందులో 1,91,258 ఓట్లు పోలయ్యాయి. అందులో బీజేపీ అభ్యర్థికి ఏకంగా 1,01,474 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డికి 56,674 ఓట్లు, బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు 22,590 ఓట్లు మాత్రమే దక్కాయి. 2023 అంసెబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పట్టం కట్టిన రూరల్ సెగ్మెంట్ ఓటర్లు, ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి జై కొట్టారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు 56,415 ఓట్లు రాగా, పార్లమెంట్ ఎన్నికలు వచ్చేసరికి కేవలం 22,590 ఓట్లు మాత్రమే రావడం గమనార్హం. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డికి 78,378 ఓట్లు లభిస్తే, ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అదే పార్టీ అభ్యర్థి జీవన్‌రెడ్డికి 56,674 ఓట్లు మాత్రమే వచ్చాయి. అంటే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 21,704 ఓట్లు తగ్గాయి. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మొగ్గు చూపిన రూరల్ సెగ్మెంట్ ఓటర్లు పార్లమెంట్ ఎన్నికలు వచ్చే సరికి బీజేపీకి జై కొట్టి తమ విలక్షతను చాటుకున్నారు.

2019లో 77,443 ఓట్లు..

2019 పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థికి రూరల్‌లో 77,443 ఓట్లు రాగా 2024 పార్లమెంట్ ఎన్నికల్లో గతంలో కంటే 24,031 ఓట్లు అధికంగా వచ్చాయి. నియోజకవర్గంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డి అధికార కాంగ్రెస్ పార్టీకి చెందినప్పటికీ పార్లమెంట్ ఎన్నికలు వచ్చేసరికి ఆ పార్టీకి ఓటు వేసిన వారే బీజేపీ వైపు మొగ్గు చూపి ఆధిక్యం కట్టబెట్టారు. అయితే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కయ్యారని కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు. బీజేపీకి బీఆర్ఎస్ ఓట్లు మళ్లించారని తద్వారా కాంగ్రెస్ అభ్యర్థికి ఓట్లు తగ్గినట్లు చెబుతున్నారు.

వైభవంగా అయ్యప్ప మాస పూజోత్సవం

బాల్కొండ: మండల కేంద్రంలో బుధవారం అయ్యప్ప మాసపూజోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో సుబ్రమణ్యేశ్వర స్వామి, గణపతి స్వాములకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం అయ్యప్ప 18మెట్ల పూజలను నిర్వహించారు. భక్తులకు ఆలయ ప్రాంగణంలో అన్నదానం నిర్వహించారు. గణేష్ జోషి పంతులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	200
	(కిలోకు)	లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	72,700	వెండి (కిలో)	91,000
22 క్యారెట్స్	67,062		

- నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	30	50	గాజరుగడ్డ	30	50
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	70	90
బీరకాయ	40	70	దోసకాయ	25	40
దొండకాయ	20	40	ఆలుగడ్డ	25	40
చిక్కుడుకాయ	100	120	గోకగడ్డ	20	40
కాకరకాయ	40	60	గోబిపువ్వు	20	40
వంకాయ	25	50	బీట్‌రూట్	20	40
పాలకూర	30	50	కరివేపాకు	50	80
మెంతికూర	50	80	చామగడ్డ	40	70
కొత్తిమీర	100	130	గోరుచిక్కుడు	50	80
పుదీనా	80	100	బిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	40	60			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	భజే వాయు వేగం (తెలుగు) - 10.40, గం గం గణేశా (తెలుగు) - 4.30, గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి (తెలుగు) - 1.30, 7.20, 10.30
స్క్రీన్-2	గం గం గణేశా (తెలుగు) - 10.45, 1.45, 7.45, భజే వాయు వేగం (తెలుగు) - 4.45, 10.45

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	గం గం గణేశా (తెలుగు) - 10.05, 4.10, 7.15, 10.20
స్క్రీన్-2	భజే వాయు వేగం (తెలుగు)- 1.35, 7.35, గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి (తెలుగు) - 4.30, 10.30
స్క్రీన్-3	భజే వాయువేగం (తెలుగు) - 11.10, 10.40, సవి (హిందీ) - 2.05, 7.55 చోటాభీమ్ (హిందీ) - 4.50
స్క్రీన్-4	ఫ్యూరియస్ (తెలుగు) - 1.30 లవ్‌మీ (తెలుగు) - 4.45, 10.30 హిట్‌లిస్ట్ (తెలుగు) - 7.40
దేవి	గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి (తెలుగు)
నటరాజ్	హిట్‌లిస్ట్ (తెలుగు)
విజయ్	లవ్‌మీ (తెలుగు)